రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో 'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ప్రకాశం
జిల్లా వార్తలు

శుక్రవారం | 24-4-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 654 పేజీలు: 2 వెల: రూ.7

# సోలార్ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన వారిని. అండగా ఉంటాం

- ఏపీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్లా బొజ్జి రెడ్డి
- మర్రిచెట్టు సంఘం, ఆకుతోట సంఘం గ్రామాలలో పర్యటన
- గిరిజనుల నుంచి అర్జీల స్వీకరణ
- గిరిజనులకు పరిహారం అందేలా చూస్తామని హామీ











ఉలవపాడు, ఏప్రిల్ 23(జాతీయ వార్త): సోలార్ ప్రాజెక్ట్‌కి భూములు ఇచ్చిన ప్రతి ఒక్క గిరిజన కుటుంబానికి ప్రభుత్వం అందించే ప్రయోజనాలు తప్పకుండా అందేలా చూస్తామని, ప్రోత్సాహకాలు ఇస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్లా బొజ్జి రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం ఉలవపాడు మండలం మర్రిచెట్టు సంఘం, ఆకుతోట సంఘం గ్రామాలలో ఆయన పర్యటించారు. గిరిజనుల నుండి సమస్యలు విని, అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మర్రిచెట్టు సంఘం గిరిజన ప్రజలు గత 40 సంవత్సరాల నుండి ఇక్కడ నివసిస్తున్నారని, వారికి ఇప్పటికీ ఇళ్ల పట్టాలు ఇవ్వలేదని, వర్షాలు పడితే ఇళ్లల్లోకి నీళ్లు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కనీసం స్మశాన వాటిక కూడా లేదన్నారు. సోలార్ ప్రాజెక్ట్ కోసం భూములు కూడా ఇచ్చామని, పరిహారం, నివాసంతోపాటు ఉపాధి కూడా కల్పించాలని వారు కోరారని అధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టిసారించి వారికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఆకుతోట సంఘం గ్రామాలలో కూడా గిరిజనుల సమస్యలను చైర్మన్ విన్నారు. స్మశాన వాటిక, సోలార్ ప్రాజెక్ట్ కోసం భూములు ఇచ్చామని, ఆధార్ కార్డులు లేకపోవడంతో సమస్యలు ఎదుర్కొంటున్నామని గిరిజనులు వాపోయారు. ఈ పర్యటనలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, ఎస్టి కమిషన్ సభ్యులు కద్రక మల్లేశ్వర రావు, కాకి లక్ష్మి, పి.వెంకటప్ప, డిప్యూటీ డైరెక్టర్ కట్టా సాంబయ్య, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి వరలక్ష్మి, అధికారులు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## ప్రకాశం




## శ్రీసాయి హైస్కూల్ విద్యార్థులకు అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు




**ఉలవపాడు, ఏప్రిల్ 23 (జాతీయ వార్త):** ఉలవపాడులోని శ్రీసాయి హైస్కూల్లో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన 6, 7, 8 తరగతుల విద్యార్థులకు అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు అందజేశారు. 6వ తరగతిలో జి.అక్షర, 7వ తరగతిలో వి.ధృతి, 8వ తరగతిలో నేహాశ్రీలు ఈ అవార్డులకు ఎంపికయ్యారు. అలాగే చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి, వారికి మెడల్స్, ప్రశంసా పత్రాలను పాఠశాల ప్రిన్సిపాల్ మౌనిక అందజేశారు. విద్యార్థులు తమ కృషి, క్రమశిక్షణ, పట్టుదలతో మంచి ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానాలు చేరుకోవాలంటే ఇదే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇళ్ల గణనపై శిక్షణ పూర్తి



**ఉలవపాడు, ఏప్రిల్ 23(జాతీయ వార్త):** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జనగణన ఫేజ్‌వన్ భాగంగా మూడవ బ్యాచ్ ఫీల్డ్ ట్రైనర్ల, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్‌లకు తహశీల్దార్ రవి శంకర్, ఎంపీడీవో రమణయ్య, ఎంఈఓ రమణయ్య, ఈఓపీఆర్డి శ్రీనివాసులు, ఏఎస్ఓ పుష్పలత అవగాహన కల్పించారు. ఇంటింటికీ వెళ్లి ఇల్ల జాబితా, ఇళ్ల గణన చేయాలన్నారు. ఆయా ఇళ్ల నుంచి ఖచ్చితమైన సమాచారం రాబెట్టాలన్నారు. సర్వే చేసేందుకు వచ్చిన వారికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో విలేజ్ సర్వేయర్లు కార్తీక్, రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌ను ఢీ కొని మోటార్ సైక్లిస్ట్ మృతి

**గుడ్లూరు, ఏప్రిల్ 23(జాతీయ వార్త):** ట్రాక్టర్‌ను వెనక నుంచి మోటార్ సైకిల్ ఢీ కొనడంతో బైక్ నడుపుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని జాతీయ రహదారిపై శాంతినగర్ వద్ద బుధవారం రాత్రి జరిగింది. వివరాల ప్రకారం నెల్లూరు జిల్లా జలదంకి గ్రామానికి చెందిన పులివర్తి సుధాకర్ అనే రైతు మండలంలోని చెమిడిది పాడు గ్రామంలో ఉన్న తన పొలం వద్దకు వచ్చి పనులు ముగించుకొని తన బైక్‌పై బుధవారం రాత్రి జలదంకి గ్రామానికి వెళుతున్నాడు. శాంతినగర్ వద్దకు వెళ్లేసరికి ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను డ్రైవర్ ఒకసారిగా నిలిపివేయడంతో బైకు ట్రాక్టర్‌ను వెనకవైపు ఢీ కొట్టింది. దీంతో సుధాకర్ రోడ్డుపై పడడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సుధాకర్ (60) మృతి చెందాడు. సుధాకర్ కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేశామని ఎస్సై వెంకట్రావు తెలిపారు.




* మండుటెండలతో.. జనం విలవిల
* అల్లాడిపోతున్న ప్రజలు
* నిర్మానుష్యంగా ప్రధాన రహదారులు
* కూలర్లు, ఏసీలకు పెరిగిన డిమాండ్
* అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు
* అవసరమైతేనే బయటకు రావాలని సూచిస్తున్న వైద్యులు

# నిప్పుల వాన

**కందుకూరు, ఏప్రిల్ 23 (జాతీయ వార్త):** భానుడు కొద్ది రోజులుగా నిప్పులు కురిపిస్తున్నాడు. ఉదయం 9 గంటల నుంచే సుమారుగా 42 నుంచి 47 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అవుతుండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. తీవ్ర ఎండల కారణంగా బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు వేడితాపానికి అవస్థలు పడుతున్నారు. ఎండ వేడిమి, ఉక్కపోత, వేడిగాలులకు తట్టుకునేందకు జనం ఏసీలు, కూలర్ల కింద సేదతీరుతున్నారు.భానుడు తన ప్రతాపం చూపుతున్నాడు. దీంతో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ప్రజలు అల్లాడిపోతున్నారు. పది గంటల తరువాత బయటకు రావాలంటేనే బయపడుతున్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదువుతుండడంతో కూలర్లు, ఏసీలు కూడా పనిచేయడం లేదు. ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే జనం రోడ్లపైకి వస్తున్నారు. పలు గ్రామాల్లో, మండలాల్లో ఎండల కారణంగా మధ్యాహ్నం సమయంలో జనసంచారం లేక రోడ్లన్నీ నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. మండల కేంద్రంలోని చిరు వ్యాపారులు, దుకాణాలను మూసివేసి ఇళ్లకు వెళ్తున్నారు. ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు నిమ్మకాయలరసం, కొబ్బరి బొండాలు, బాదంపాటు, ద్రాక్ష వంటి పానీయాలను తాగుతున్నారు. తాటి ముంజులు, పుచ్చకాయలు, పండ్లను తినేందుకు ఆశక్తి చూపుతున్నారు. దీంతో కొబ్బరిబొండాల ధరలను వ్యాపారులు రెండింతలు పెంచారు. గతంలో ఒక్కో కొబ్బరిబొండం రూ.30 ఉండగా ప్రస్తుతం రూ. 50 నుంచి 60 వరకు చేరింది. లీటర్ కొబ్బరి నీళ్లు రూ. 120 వరకు పెంచారు. భానుడి ఉగ్రరూపంతో ఏసీలకు, కూలర్లకు డిమాండ్ భారీగా పెరిగింది. కూలర్ లేని ఇళ్లు లేదంటే అతిశయోక్తి కాదు. గతంలో కొద్ది మంది ఇళ్లలో మాత్రమే కనిపించే ఏసీలు, ఈ ఏడాది పెరిగిన ఉష్ణోగ్రతలతో వాటి సంఖ్య గణనీయంగా పెరిగిపోయింది. ధరలతో పాటే ఏసీలు, కూలర్ల డిమాండ్ పెరిగింది. ఫ్యాన్ గాలి మంటగా వస్తుండడంతో ఏసీలు, కూలర్లు కొనకతప్పడం లేదని మండల ప్రజలు చెప్తున్నారు. పగటి ఉష్ణోగ్రతలకు తోడు రాత్రి కూడా ఉష్ణోగ్రతలు అధికంగా ఉండడంతో మంగగాలి ఉక్కపోతతో జనం విలవిల్లాడుతున్నారు.

## పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల సహకారం మరువలేనిది

**వలేటివారిపాలెం, ఏప్రిల్ 23 (జాతీయ వార్త):** అంక భూపాలపురం గ్రామానికి చెందిన పేరుబోయిన వెంకటరత్నం తన కుమారుడు విష్ణువర్ధన్ జ్ఞాపకార్థం ఎంపియుపి పాఠశాలకు 50వేల రూపాయల విలువ కలిగిన మెయిన్ గేట్‌ను, మరో దాత పెగడ యానదయ్య, కొండమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు పాఠశాలకు 25 వేల రూపాయలు విలువ కలిగిన ఆర్‌వో ప్లాంట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు మాల్యాద్రిరెడ్డి, మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడానికి గ్రామస్థులు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యల్లమంద, ఉపాధ్యాయులు మధుబాబు, ప్రసాద్, శ్రీనివాసులు, వెంకట్రావు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.










## పీఎండీస్ కిట్లతో అధిక దిగుబడులు

**గుడ్లూరు, ఏప్రిల్ 3 (జాతీయ వార్త):** రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయం ఆధ్వర్యంలో మండలం లోని పొట్లూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో అర్ ఎ స్ కె, ప్రకృతి వ్యవసాయం సిబ్బందికి శిక్షణ లో భాగంగా రెండవ రోజు గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమములో పాల్గొన్న వ్యవసాయ అధికారి రవికుమార్ పీఎండీఎస్ (ప్రీ మాన్సూన్ డ్రై సోఇంగ్ ) కిట్స్ వలన ప్రయోజనాలను వివరించారు. ప్రధాన పంటకు ముందు 30 రకాల వివిద రకాల విత్తనాలు అనగా చిరు ధాన్యాలు, పప్పు ధాన్యాలు, నూనె గింజలు, సుగంధ ద్రవ్యాలు, కూరగాయ మరియు తీగజాతి విత్తనాలు ఏకరానికి 15కేజీలు వాడి 45 రోజుల సమయములో పూతదశలో కలియదున్నడం వలన కలుపు నివారించబడుతుందన్నారు . భూసారం పెరుగుతుంది. వానపాములు వృద్ధి చెందుతాయి, భూమి గుల్లభారుతుంది, భూమి కోతకు గురికాకుండా ఉంటుందన్నారు. అనంతరం ప్రధాన పంట వేయడం వలన ప్రధాన పంటకు కావలసిన పోషకాలు సమృద్ధిగా అంది ఎరువుల వాడకం తగ్గి రైతుకి ఖర్చు తగ్గడమే కాకుండా అధిక మరియు మేలైన పంట దిగుబడిని పొందవచ్చు అన్నారు. అని తెలియజేశారు . ఈ కిట్లు కావలసిన రైతులు ఆర్ ఎ స్ కె సిబ్బందిని సంప్రదించాలన్నారు.కార్యక్రమములో ఆర్ ఎ స్ కె సిబ్బంది, చేవూరు యూనిట్ ఐసీఆ ర్ పీ ఎస్, ఎఫ్ఎమ్ టి రేవతి పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546